

## క్షేత్ర స్థాయిలో ధాన్యం కొనుగోలు ప్రక్రియ పర్యవేక్షించిన తహశీల్దార్, ఏపీఎం

### ధాన్యం కొనుగోలు వేగవంతం చేయాలి తాసిల్దార్ సునీతా

ముదిగొండ మండలం మే 1 వాయిస్ టుడే : ముదిగొండ మండల పరిధిలోని వల్లభి,వనంవారి కిస్టాపురం,చిరుమర్రి, సువర్నాపురం,న్యూ లక్ష్మీపురం కొనుగోలు కేంద్రాలను జిల్లా కలెక్టర్ మరియు అదనపు కలెక్టర్ ఆదేశాల మేరకు తహశీల్దార్ సునీతా ఎలిజబెత్, ఏపీఎం కల్పన క్షేత్ర స్థాయిలో సందర్శించారు ఈ సందర్భంగా ధాన్యం కొనుగోళ్లు వేగవంతం చేయాలని తేమ శాతం వచ్చిన ధాన్యాన్ని వెంటనే కొనుగోలు చేయాలని కొనుగోలు వివరాలను ఎప్పటికప్పుడు ఆన్ లైన్ లో నమోదు చేసేలా చూడాలని ఏపీఎం కల్పనా ని ఆదేశించారు కొన్ని కేంద్రాల వద్ద మంచి నీటి వసతి లేకపోవడంతో సొసైటీ వారితో మాట్లాడి మంచి నీటి వసతి ఏర్పాటు చేయించారు రైతులు ఖచ్చితంగా తూర్పార పట్టి ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాలకు తేవాలని సూచించారు కొన్ని మిల్లుల వాళ్ళు 5 నుంచి 10 కేజీల వరకు కోతలు విదిస్తున్నారని రైతులు చెప్పడంతో సంబంధిత మిల్లు యజమానులపై జిల్లా ఉన్నత అధికారులతో మాట్లాడి చర్యలు తీసుకుంటామన్నారు అనంతరం వల్లభి గ్రామంలో రిజిస్టర్లను పరిశీలించి సెంటర్ ఇన్చార్జీలకు పలు సూచనలు చేసి త్వర త్వరగా రైతులకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా కాటాలు వేసి మిల్లులలో ఏం అయినా సమస్యలు ఉంటే తెలియజేయమన్నారు ఈ కార్యక్రమంలో ఏపీఎం కల్పన, సీసీ రామారావు రెవిన్యూ ఇన్స్పెక్టర్ ఇన్చార్జి (సీనియర్ అసిస్టెంట్) నాగ లక్ష్మి తదితరులు ఉన్నారు.



## ప్రభుత్వ స్కూల్ టాపర్లకు సన్మానం

ముదిగొండ మండలం మే 1 వాయిస్ టుడే : ముదిగొండ మండల పరిధిలోని న్యూ లక్ష్మీపురం ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో పదవ తరగతిలో టాప్ మార్కులు సాధించిన అదే గ్రామానికి చెందిన సయ్యద్ హంషురబీ 537 ముదిగొండ గురుకులం మధిరలో చదివిన పల్లెపొంగు పరంజిత్ 543 వీరు ఇరువురిని గ్రామ పంచాయితీ సెక్రటరీ ఆధ్వర్యంలో గురువారం గ్రామ పంచాయితీ కార్యాలయంలో శాలువాతో సత్కరించి స్వీట్లు తినిపించిన గ్రామ పంచాయితీ సెక్రటరీ దేగల సురేష్ ఈ సందర్భంగా సెక్రటరీ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో చదువుతూ తిరుగులేని అత్యుత్తమ ఫలితాలు సాధించిన ఇరువురు విద్యార్థులను అభినందించారు. రానున్న రోజుల్లో ఉన్నత స్థాయికి చేరుకొని ఉన్నత సేవలు అందించాలని విజ్ఞప్తి చేశారు ఈ ఫలితాలకు కారణమైన ప్రధానోపాధ్యాయురాలు మైత్రి ప్రత్యేక చొరవ చూపి పదవ తరగతి విద్యార్థులు పాఠశాలకు రాకపోయినా ఇంటికి వెళ్లి మరి తీసుకురావడం ప్రత్యేక తరగతులు బోధన నిర్వహించడం అభినందనీయం అన్నారు. ఈ కార్యక్రమంలో సయ్యద్ రఫీ, పల్లెపొంగు విజయ్ - గౌతమి గ్రామ పంచాయతీ సిబ్బంది రవి, నాని (రవీంద్ర బాబు),లింగయ్య ఎమ్మార్పీఎస్ నాయకులు రామ కృష్ణ తదితరులు పాల్గొన్నారు.



## కార్మిక పోరాట స్ఫూర్తి చిహ్నమే మేడే

### కార్మిక హక్కులను కాలరాస్తున్న కేంద్రం

### సిపిఐ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు : ఆదరి శ్రీనివాస్

భీమదేవరపల్లి, మే 1,( వాయిస్ టుడే ప్రతినిధి ) శ్రమ దోపిడీకి వ్యతిరేకంగా శ్రమ గౌరవం కోసం కార్మిక పోరాట స్ఫూర్తి చిహ్నం, కార్మికుల రక్తంతో రాసిన చరిత్రే మేడేనని, కేంద్ర బిజెపి ప్రభుత్వం కార్మిక హక్కులను కాలరాస్తుందని సిపిఐ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు ఆదరి శ్రీనివాస్ అన్నారు. గురువారం 139వ మేడే సందర్భంగా బీమదేవరపల్లి మండలం ములకనూర్ లో సిపిఐ ఆధ్వర్యంలో జరిగిన మేడే వేడుకల్లో ముఖ్య అతిథిగా హాజరై అరుణ పతాకాన్ని సిపిఐ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు ఆదరి శ్రీనివాస్ ఆవిష్కరించారు. అనంతరం ఈ సందర్భంగా ఆదరి శ్రీనివాస్ మాట్లాడుతూ 1886న చికాగోలో శ్రమ దోపిడీకి వ్యతిరేకంగా 8 గంటల పని దినం కోసం కార్మికులు సాగించిన పోరాటంలో చికాగోలోని హేమార్కెట్ స్క్వేర్‌లో కార్మికులు శాంతియుత ర్యాలీ చేస్తుండగా, కార్మిక ఉద్యమాన్ని అణిచివేసేందుకు పెట్టుబడిదారులు పోలీసులతో కార్మికులపై కాల్పులు జరిపించడం జరిగిందని, ఈ హింసాకాండలో ఎంతో మంది కార్మికులు చనిపోయారని, అదేవిధంగా అనేక మంది కార్మికులు గాయపడ్డారని, ఆ కార్మికుల రక్త దర్పణం నుండి కార్మికుల ప్రాణత్యాగాల, ఐక్యత నుండి పుట్టిందే ఎర్ర జెండా మేడే అని అన్నారు. ఆ పోరాట ఫలితమే కార్మికులకు హక్కులు సిద్ధించాయని కొనియాడారు. కాని కేంద్ర బిజెపి ప్రభుత్వం 100 సంవత్సరాలకు పైగా కార్మికులు ఎన్నో పోరాటాలు ప్రాణత్యాగాలు చేసి సాధించుకున్న 44 చట్టాలను రద్దు చేసి 4 కోడ్ లుగా తీసుకరావడం జరుగుతుందన్నరు. అంటే సామాన పనికి సమాన వేతనం అడిగే హక్కు, సమ్మె చేసే హక్కు, సంఘం పెట్టుకునే హక్కు ఇలా చెప్పుకుంటా పోతే కార్మికులు పోరాడి సాధించుకున్న 29 కార్మిక చట్టాలను రద్దు చేయడంతో పాటు 8 గంటల పని దినాన్ని 12 గంటలకు పెంచుతుందన్నరని ఆందోళన వ్యక్తం చేశారు. కార్మికులు సాధించుకున్న 44 చట్టాలను రద్దు చేయడం అంటే దేశంలో అన్ని రంగాలలో పని చేస్తున్న 55 కోట్ల కార్మికులను మోసం చేసి ఆధాని అంబానీ పెట్టుబడి కార్పొరేట్ శక్తులకు దేశ చేస్తూ సంపాదను అప్పనంగా అప్ప చెప్పి కార్మికవర్గాన్ని బానిస యుగానికి తీసుకుపోయే కుట్రలు చేస్తుందని మండి పడ్డారు. కార్మికులందరు ఏకతాటిపైకి వచ్చి కార్మిక హక్కుల కోసం పోరాటాలకు సిద్ధం కావాల్సిన అవసరం ఆసన్నమైందన్నారు. ఈ మేడే కార్యక్రమంలో సిపిఐ జిల్లా సమితి సభ్యులు కొంగల రామచంద్రారెడ్డి, నాయకులు ఆదరి రమేష్, మార్పు కృష్ణారెడ్డి, సుంచు కుమారస్వామి, సంజీవరెడ్డి, బోడ బాలరాజు, ఖమ్మంపల్లి కిషోను, గౌడ తిరుపతి, జగన్ తదితరులు పాల్గొన్నారు

## కార్పెంటర్స్ యూనియన్ ఆధ్వర్యంలోఘనంగా మేడే ఉత్సవాలు



హుజూర్నగర్ మే 1( వాయిస్ టుడే ): హుజూర్నగర్ పట్టణంలోని లింగగిరి రోడ్ లో శ్రీ శ్రీ విరాట్ పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి ఆలయం దగ్గర కార్పెంటర్స్ యూనియన్ ఆధ్వర్యంలో మే డేఉత్సవాలను ఈరోజు ఘనంగా నిర్వహించడం జరిగింది కార్పెంటర్స్ యూనియన్ ఏర్పాటు అయిన తర్వాత మొదటిసారిగా హుజూర్నగర్ పట్టణంలో మేడే ఉత్సవాలను కార్పెంటర్ సోదరులు ఘనంగా నిర్వహించి అనంతరం విశ్వబ్రాహ్మణ జెండా చేతభూని హుజూర్నగర్ కొత్త బస్టాండ్ వరకు ర్యాలీనిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమంలో గౌరవాధ్యక్షులు చేపూరి నరసింహ చారి రాగి శ్రీనివాసచారి అధ్యక్షులు బ్రహ్మచారి కార్యదర్శి దేసోజుఉపేంద్ర చారి కోశాధికారి రాగి రాజశేఖర్ బంగారు బ్రహ్మచారి నాగాచారి ఆర్ శ్రీనివాస చారి కేశవరపు బ్రహ్మచారి నెమోజు నరేష్ చారి శివ చారి సంపత్ చారిమంగాచారి వెంకటాచారి నాగేంద్ర చారి దుర్గా చారి శంకరాచారి సోమాచారి తదితరులు పాల్గొన్నారు.



## ఘనంగా 139వ మే డే జెండా ఆవిష్కరణ

మెటుపల్లి.వాయిస్ టుడే న్యూస్ ప్రతినిధి మే1: జగిత్యాల్ జిల్లా మెటుపల్లి పట్టణంలో 139వ మేడే ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు. ఏఐటీయూసీ అనుబంధ సంఘం టిఎస్ బిల్డింగ్ కన్స్ట్రక్షన్ అండ్ వర్కర్స్ యూనియన్ పాత బస్టాండ్ వెల్లుల్ల రోడ్ లో భవన నిర్మాణ కార్మిక సంఘాలతో ఏర్పాటు చేసిన జెండాను జిల్లా అధ్యక్షుడు ఏశమేని గణేష్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ...కార్మికులందరికి 139వ మేడే శుభాకాంక్షలు తెలిపారు. మేడే కార్యక్రమం ప్రపంచవ్యాప్తంగా కార్మికులందరూ జరుపుకునే కార్యక్రమం అని అన్నారు. ఎందరో కార్మికుల త్యాగల ఫలితంగా మనకు 44 కార్మిక చట్టాలు అమలులోకి వస్తే ప్రస్తుత కేంద్ర ప్రభుత్వం వాటిని రద్దుచేసి కేవలం నాలుగు కార్మిక చట్టాలను అమలు చేయడంపై అసహనం వ్యక్తం చేశారు. పూర్వ చట్టాల అమలుకై దేశవ్యాప్తంగా జరిగే కార్మికుల ధర్నాలను విజయవంతం చేయాలని ఈ సందర్భంగా కార్మికులను కోరారు. ఈ కార్యక్రమంలో జగిత్యాల జిల్లాఅధ్యక్షుడు ఏశమేని గణేష్ సంఘం ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి ఎండి ఉస్మాన్,139వ మేడే సందర్భంగా జెండా ఆవిష్కరణ పొన్నాల ఎల్లెష్,జనగాం రమేష్,మాతంగి శ్రావణ్,చౌదరి శివకుమార్,కాతా వినయ్,మరంపల్లి రాజు, మహమ్మద్ హాఫీజ్,ఒడ్నాల రాకేష్ జనగాం నర్సింహులు, ముజ్జు, ప్రశాంత్, భజరంగ్, దేవేందర్, రామచంద్రం, లంకరిషికేష్, మహంకలిరాజు,మాధవ్, ల్కొడిచేర్ల దేవరాజం,కాత సంజీవ్,తిరుపతి,తుడి నాగరాజు, జమీల్, చిట్యాల శ్యామ్ తదితరులు పాల్గొన్నారు.



## ఘనంగా మేడే వేడుకలు

భద్రాద్రి కొత్తగూడెం/వాయిస్ టుడే : సౌత్ సెంట్రల్ రైల్వే మజ్దూర్ యూనియన్ ఆధ్వర్యంలో మేడే వేడుక లను గురువారం కొత్తగూడెం రైల్వే స్టేషన్ నందు ఘనంగా నిర్వహించారు. యూనియన్ ఆఫీస్ నందు ఎర్రజెండా ను ఆవిష్కరించారు. ఈసందర్భంగా సికింద్రాబాద్ డివిజనల్ ప్రెసిడెంట్ ఖాజాబాబా మాట్లాడుతూ పద్దెనిమిది గంటల పని విధానానికి వ్యతిరేకంగా ఎనిమిది గంటల పని విధానం కావాలని అమెరికా దేశం చికాగో నగరంలో కార్మికులు చేసిన గొప్ప పోరాటం, అలాగే ఏడుగురు అమరవీరులు బలిదానం ఫలితంగా నేటి కార్మిక వర్గానికి హక్కులు చట్టాలు సాధించబడ్డాయని తెలిపారు. నేడు కార్మికులు సాధించుకున్న హక్కులు నాటి చికాగో అమరవీరుల పోరాట ఫలితమేనని అన్నారు. ఆ పోరాట ఫలితమే ప్రపంచవ్యాప్తంగా ఎనిమిది గంటల పని విధానం అమల్లోకి వచ్చిందని ఆయన గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో చైర్మన్ గోపాలరావు, కోలా వెంకటేశ్వర్లు, బస్వారి పుల్లయ్య, ఓంకుమార్, శంకర్, పవన్ తదితరులు పాల్గొన్నారు.



## ప్రెస్ క్లబ్ అధ్యక్షుని తొలగింపు

రామకృష్ణాపూర్ మే1 (వాయిస్ టుడే) పట్టణంలోని క్యాతనపల్లి ప్రెస్ క్లబ్ (259/19) నుంచి జర్నలిస్ట్ పత్రిక విలేఖరి కలువల శ్రీనివాస్ ను అధ్యక్ష పదవి నుండి తొలగిస్తున్నట్లు క్లబ్ ప్రధాన కార్యదర్శి రామిల్ల శ్రీనివాస్ తెలిపారు. గురువారం క్లబ్ సభ్యులు సమావేశమై తీర్మానం చేశారు. ఈ సమావేశంలో వారు మాట్లాడుతూ కలువల శ్రీనివాస్ క్యాతనపల్లి ప్రెస్ క్లబ్ అధ్యక్షులుగా ఉంటూ క్లబ్ సభ్యులకు ఎటువంటి సమాచారం ఇవ్వకుండా తన వ్యక్తిగత స్వార్థంతో ప్రెస్ క్లబ్ ను వేరే క్లబ్ లో విలీనం చేస్తున్నట్లు ఇటీవల చేసిన ప్రకటనను క్లబ్ సభ్యులు తీవ్రంగా ఖండించారు. ఈ విషయంపై బుధవారం మంచిర్యాల జిల్లా టియుడబ్ల్యూజే అధ్యక్షులు దేగ సత్యనారాయణ ను మర్యాద పూర్వకంగా కలిసి వారికి వినతిపత్రం అందజేశామని తెలిపారు. ఈ విషయంపై సానుకూలంగా స్పందించి విచారణ చేసి చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారని తెలిపారు. త్వరలో క్లబ్ నూతన అధ్యక్షులను ఎన్నుకోవడం జరుగుతుందని,పట్టణ ప్రజలు, ప్రజా ప్రతినిధులు స్వచ్ఛంద సంస్థలు రాజకీయ పార్టీలు గమనించగలరని కోరారు. ఈ కార్యక్రమంలో క్లబ్ కోశాధికారి పరికిపండ్ల రాజు,ఉపాధ్యక్షులు తూముల భవిష్యత్,ప్రచార కార్యదర్శి రామిడి సాయి సృజన్,సంయుక్త కార్యదర్శి పోలు దాసరి శ్రీనివాస్ పాల్గొన్నారు.



## కార్మికుల రక్తంతో రాసిన చరిత్రనే మేడే

### సిపిఎం మండల కార్యదర్శి పాదూరు శశిధర్ రెడ్డి

వేములపల్లి మే 1( వాయిస్ టుడే): కార్మికుల రక్తంతో రాసిన చరిత్రనే మేడే అని వేములపల్లి సిపిఎం మండల కార్యదర్శి పాదూరి శశి ధర్ రెడ్డి అన్నారు. గురువారం మండల కేంద్రంలోని సీపీఎం పార్టీ కార్యాలయ ఆవరణలో మేడే కార్యక్రమాలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వడ్డె గాని సైదులు గౌడ్ చలబట్ల ప్రణీత్ రెడ్డి పుట్టల సైదులు గుర్రం వెంక ట్ రెడ్డి. అనిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి తోట జానకి రాములు నరేష్ శ్రీనివాస్ మాధవరెడ్డి బాబా వీరయ్య సతీష్ కృష్ణయ్య లు పాల్గొన్నారు.

## ఎస్ ఎస్ సిలో ప్రతిభ చూపిన విద్యార్థులను అభినందించిన ఎంఈఓ రాఘవులు

రాయికల్ .వాయిస్ టుడే : రాయికల్ పట్టణంలోని వివేకవర్ధిని విద్యాలయంలో చదివి 576 మార్కులు సాధించిన గాజంగి హరిణ శ్రీ , 565 మార్కులు సాధించిన జన్నారపు వర్షాలను ఎంఈఓ శ్రీపతి రాఘవులు అభినందించారు. సాధారణ మధ్యతరగతి కుటుంబంలో జన్మించి, శ్రద్ధగా చదివి అత్యధిక మార్కులు సాధించడం చాల గర్వకారణం అని, ఇందుకు తోడ్పడిన తల్లిదండ్రులుపట్ల , విద్యాబోధన చేసిన ఉపాధ్యాయులు, విద్యార్థులను అభినందించారు. భవిష్యత్తులో కూడా అత్యధిక మార్కులు సాధిస్తూ తమ తల్లిదండ్రుల పేరును ఉన్నత స్థానంలో ఉంచుతామని విద్యార్థులు అన్నారు. తమ విద్యార్థులు ఎస్ఎస్సి లో 100% ఉత్తీర్ణతతో పాటు 500 మార్కులకు పైగా 46 మంది విద్యార్థులు మరియు అత్యధిక మార్కులు సాధించడం పట్ల వివేకవర్ధిని విద్యాలయం ప్రధానోపాధ్యాయులు కైరం సత్యం సంతృప్తి వ్యక్తం చేశారు మరియు చక్కటి విద్యా బోధన చేసిన ఉపాధ్యాయులను అభినందించారు.





## సాయుధ పోరాట యోధురాలు పశ్య కన్నమ్మకు ఘన నివాళి

### - అంత్యక్రియల్లో పాల్గొన్న జాతీయ రాష్ట్ర నాయకులు

హుజూర్నగర్ మే 1 వాయిస్ టుడే: ప్రముఖసాయిధసమరయోధురాలు, తెలంగాణ సాయుధ రైతాంగ పోరాట వీరనారి కామ్రేడ్ పశ్యకన్నమ్మ అంత్యక్రియలు గురువారం హుజూర్ నగర్ నిర్వహించారు. . కొత్తగూడెం ఎమ్మెల్యే సీపీఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు, సిపిఐ జాతీయ కౌన్సిల్ సభ్యులు పల్లా వెంకట్ రెడ్డి, ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం, జాతీయ మహిళా సమాఖ్య జాతీయ కార్యదర్శి డాక్టర్ రజిని గారు చంద్రా రాజేశ్వరరావు ఫౌండేషన్ ఫర్ సోషల్ ప్రోగ్రెస్ ఉపాధ్యక్షురాలు చంద్ర సంధ్య సెల్ఫ్ రాష్ట్ర సలహాదారు పరుచూరి జమున రాష్ట్ర సలహాదారు,ఏపీ మహిళా సమాఖ్య ప్రధాన కార్యదర్శి దుర్గ భవాని,రాష్ట్ర మహిళా సమాఖ్య అధ్యక్షురాలు పుస్తెల సృజన తెలంగాణ సాయుధ పోరాట అమరుడు పశ్య కన్నమ్మ సోదరుడి దొంతి రెడ్డి శంబి రెడ్డి సతీమణి తిరుపతమ్మ,అఖిల భారత కిసాన్ సభజాతీయ కౌన్సిల్ సభ్యురాలు దేవ భక్తుని సంధ్య పాల్గొని నివాళులర్పించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ దశాబ్దాలుగా పేద వర్గానికి న్యాయం చేసేందుకే కన్నమ్మ గారు కృషి చేశారన్నారు. ఉమ్మడి నల్లగొండ జిల్లాలో ఎర్రజెండా ప్రాధాన్యత ఉన్నదంటే కామ్రేడ్ పశ్య కన్నమ్మ లాంటి నాయకత్వం వల్లనే అని పేర్కొన్నారు. ఆమె సేవలు విలువైనవని భవిష్యత్ తరాలకు మార్గదర్శకం చూపిస్తాయని తెలిపారు. కార్యక్రమంలో సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు గన్న చంద్రశేఖర్, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు యల్లావుల రాములు, జిల్లా కార్యదర్శి బెజవాడ వెంకటేశ్వర్లు, పట్టణ కార్యదర్శి గుండు వెంకటేశ్వర్లు, జాతీయ మహిళా సమాఖ్య జిల్లా కార్యదర్శి దేవర%శీ% మల్లేశ్వరి పాల్గొన్నారు.

## ధాన్యం ఇంకెప్పుడు కొంటరు రోడ్డుపై బైఠాయించి రైతులు ఆందోళన




రాయికల్.వాయిస్ టుడే : వరి కోతలు ప్రారంభమై నెల రోజులైనా ధాన్యం కొనుగోలు కేంద్రం ఏర్పాటు చేయలేదంటూ రాయికల్ మండలంలోని వీరాపూర్ గ్రామానికి చెందిన రైతులు ఉప్పుమడుగు వద్ద గురువారం ప్రధాన రహదారిపై బైఠాయించి ఆందోళన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా రైతులు మాట్లాడుతూ......ఆరుగాలం కష్టపడి పండించిన పంటలను కోసి ధాన్యాన్ని ధోబి ఘాట్ వద్ద కుప్పలు పోసి చాలా రోజులవుతున్న అధికారులు ఇప్పటివరకు ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించలేదని మండి పడ్డారు. అకాల వర్షాలు పడి ధాన్యం తడుస్తే తీవ్రంగా నష్టపోతామని రైతులు వాపోయారు. వెంటనే కొనుగోలు కేంద్రం ఏర్పాటు చేసి ధాన్యం కొనుగోలు చేయాలని రైతులు డిమాండ్ చేశారు. సంఘటన స్థలానికి జిల్లా సహకార అధికారి సిహెచ్.మనోజ్ కుమార్, తహసీల్దార్ అబ్దుల్ ఖయ్యూం లు చేరుకొని రైతులతో మాట్లాడి కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తామని తెలిపి ఆందోళనను విరమింపజేశారు. ఈ కార్యక్రమంలో ఉప్పుమడుగు ప్యాక్స్ చైర్మన్ దీటి రాజరెడ్డి,వైస్ చైర్మన్ దుంపల స్వామిరెడ్డి, రైతులు దిండిగాల రామస్వామి,మాద రాజేశం, ముక్కెర నరేష్,మల్లీక్ అహ్మద్,వెంకటేష్, మహిపాల్,గంగాధర్, ఇస్మాయిల్,పల్లి మల్లయ్య, రాయమల్లు,భూమయ్య ముత్యాలు,అంజయ్య, నర్సయ్య,రాజు తదితరులు పాల్గొన్నారు.